

# నెలనెలా వెన్నెల

అవసరాల రామకృష్ణారావు

రామరత్నం అతని పేరు.

సిటీబస్ స్టాపులో అతన్ని మొట్ట మొదటిసారి నేను చూశాను. చూసీ చూడగానే కళ్ళు చెదిరిపోయాయి. అతన్ది మామూలు మానవ శరీరం కాదు. అదొక మహోన్నత మనోహర శిల్పం. కేవలం వయసు తెచ్చిపెట్టిన హొయలే కాదది, నునుపూ, మెరుపూ కం గలుపు కలరు అది. తీర్చి దిద్దినట్టున్న అందగాళ్లు అరుదుగా తారసపడకపోరు, చూపుని నా అవస్థ ఏమని చెప్పను !.

కల కరిగి పోయింది.

తల తిరిగి పోయింది.

ఠీవిగా సాహసోపేతంగా ముందుకి అడుగు వెయ్యగల అతను ప్రతి చిన్న విషయమూ విధి కే వదిలి పెడుతూ మాట్లాడుతాడు.

'ఇవాళ పొద్దుట్లేచి ఎవరి మొహం చూశానో అనుకున్న పని అవలేదండీ' అని పాతికేళ్ళ రామరత్నం అంటే

## • జరాసంధులున్నారు జాగ్రత్త

ఓ ఊపు ఊపేసే యింతటి స్ఫురద్రూపులు ఎక్కడోగాని మన దరిదాపుల్లోకి రారు.

కాని, కంటితో చూసేదేదో చూసి, అక్కడితో తృప్తి పడి ఊరుకోదు మాయదారి మనస్సు. క్రమంగా అతన్తో పరిచయం పెంచుకున్నాను. ఇప్పుడు ఆశ్చర్యంగానే ఉంటుంది గాని, కర్మ సిద్ధాంతం మనంపుట్టకముందే పుడుతుందని నమ్మిన వాళ్ళం గనుక యీ మామూలు మాటకి అతని మీద ఒంటి కాలి మీద లేవడం అనవసరం అయితే అంత సుళువుగా మనుషుల్ని ఊపిరి పీల్చుకో నివ్వరు అలాంటివాళ్ళు. 'చాకలాడు నా

పెర్లిన్ పేంటు కాల్చి కన్నం పెట్టేశా
రండీ. ఇంతకీ వాణ్ణి అని ఏం లాభం।
అన్నీ ముందే రాసి పెట్టేసి ఉంటా
రంటారు కర్మ అనుభవించ వలసిందే,
ఎవరు తప్పించ గలరు।'

వయసు మళ్ళిన వాళ్ళకే వేదాంతం
మాట్లాడగల కాపీరైటు ఉందని నేనను
కోను. పదిమందిని ఒకేసారి పచ్చడి
చెయ్యగల సత్తువ ఉన్న రామరత్నం
లాంటి నవయువకులు కొత్త విషయాల
వైపు కొండంత ఆసక్తి చూపించడం
పోయి మూలమున్న బూజులు పదిలంగా
మూటగట్టుకుని నలుగుర్లో దులిపితే
మాత్రం ఒళ్ళు మండక మానదు.
నెత్తురు సలసల కాగే యిలాంటి
యువకుల్ది కాక మరెవరిది యీ ప్రపం
చం। వీధులకి విస్తళ్ళు వెయ్యనక్క
ర్లేదు. సమాజాలు స్థాపించి సంస్కర
ణలు చెయ్యనక్కర్లేదు. తనంత తాను
నిలబడేశక్తే సన్నగిల్లిందా నేటి యువ
తలో। ఎవరో నిర్ణయించిన సంబంధం
చేసుకుని, ఎవరో ఎరగనిదానికి పిల్లల్ని
కని, ఏదో దినం వెళ్ళబుచ్చు కోడం
తప్ప మరేం ఆదర్శం లేదా వీళ్ళల్లో
చాలా మందికి। అవును పాపం, ఎవరు
మాత్రం ఏం చెయ్యగలరు।


అంతా విధి చేతిలో కీలు బొమ్మలం।
అన్నీ ముందే రాసి పెట్టేసి
ఉంటాయి.

రామరత్నం అనే యువకుడి పెర్లిన్
పేంటకి నాగరాజు అనే చాకలాడి
చేతిలో కించిత్ దహన సంస్కార
యోగం ఉందని వాళ్ళిద్దరూ పుట్టక
పూర్వమే రాయబడి ఉంటే, మీరేం
చెయ్యగలరు, నేనేం చెయ్యగలను
చెప్పండి।

అంతేకాదు ఎదురింటి రమణమ్మ
కూడా గడిచిన రాత్రి "నిప్పులాంటి
మనిషి" సెకండ్ షోకి బెంచీ టిక్కెట్టు
క్యూలో నిలబడి నప్పుడు తనదాకావచ్చి
టిక్కెట్లు అయిపోయాయంటే ఏమై
ఉంటుంది। గత జన్మలో ఆమె ఫ్రెండు
రామాయమ్మ స్నానం చేస్తున్నప్పుడు
పక్కకిటికీలోంచి ప్రసాదరావు చూస్తు
న్నాడని తను గుర్తించక, కాస్సేపే
ఔగాక అడ్డుగా నిలబడి ఉంటుంది.
చేసిన పాపం ఊరికే పోతుందా, దానికి
శిక్షగా భగవంతుడు యిలా రాసిపెట్టి
ఉంటాడు. ఒకర్ని అడ్డు పెట్టినపుడు
మనకు మాత్రం చూసే గీత ఉంటుందా।

ఇందరు జీవుల, ఇన్ని చరిత్రలు.
క్షణాల వారీగా ఇన్నిన్ని సంఘటనలు
వివరాలతో సహా ముందే రాసేసి పెట్టిన
ఆ పుస్తకం బహుశా మనకి కనిపించే
యీ ప్రపంచంకన్నా పెద్దదై ఉండాలి.

ఇలా చెప్పుకుపోతే యీ విషయం
ఎంతైనా తరగదుగాని రామరత్నం పరి
చయంతో నాకు ఒక ఉపకారం జరిగిం
దని మాత్రం చెప్పగలను. పూర్తిగా
బోధపడకపోయినా మావినా పెద్దలు



" ఎందుకంటె-ఏంచెప్పను--అందుకేనని-ఎలాచెప్పను.."

తుగ్గుపాలతో రంగరించి పోసింది గనక కర్మసిద్ధాంతం అంటే మినుకు మినుకు మనే చిన్న భక్తి సినరు ఉండేది యిది వరకు. ఇతని ధర్మమా అని ఇదిప్పుడు తుడుచు పెట్టుకుపోయింది పూర్తిగా.

ఒకప్పుడితని ఆకృతినిచూసి కొత్తకి మార్పుకీ యిది నిలయమేమో అని భ్రమ పడ్డాను. ముచ్చటపడ్డాను. ఇప్పుడితని మనో ప్రకృతి వంటబట్టించుకొని భయ పడుతున్నాను. దూరదూరంగా తిరుగు తున్నాను, ఇప్పుడు మేం అతన్ని రామ రత్నం అనం. 'ఏమండీ. ఇవాళ గాని మీరు జరాసంధులవార్ని కలుసుకోలేదు గదా ! జాగ్రత్తసుమా !' అని మా ఆవిడ హెచ్చరిస్తూ వుంటుంది.

ముసలితనం అనేది ఓ మనోరోగం. మనం చెయ్యవలసింది చెయ్యక, ఆ పని యింకొకరి నుంచి ఆశించి, ఫలితంగా వచ్చే మంచిచెడ్డల్ని తెలియని ఏళ్ళకికో అంటగట్టడం దాని ముఖ్య లక్షణం.మన స్సుకి సంబంధించిన యీ మహత్తర విషయాన్ని కళ్ళతోకనిపెడదామని, రామ రత్నంలాంటి వాళ్ళని చూసి, తప్పుడు అంచనా వేసుకుని బోర్లాపడితే,ఆ తప్పు నాదే కాక మరొకరిది ఎలా ఔతుంది ? చిన్నప్పుడే పాపం జరతో సంధి చేసు కుని తృప్తిగా జీవిస్తున్న రామరత్నం లాంటి వాళ్ళని యింకోలా ఎలా ఉదహ రించను మరి !

అతన్ని మొదట ఎక్కడ కలుసుకు

న్నానో చెప్పేననుకుంటాను. ఆఖరిసారి కూడా అక్కడే చూశాను. అతను చెప్పింది యిదీ :

"చెప్పేను కదండీ, నా పేరేమో మా తాతగారిది, మా అమ్మమ్మ పుణ్యమా అని ఆవిడయిచ్చిన ఆస్తితో పెద్దచదువే చదువుకోగలిగేను.పాపం మానాన్నగారు మంచి ఉద్యోగమే చూపించారు. ఇక మా మావగారి రుణం నేనీ జన్మలో తీర్చుకోలేను గదా! ఎంచేతంటే వారే కదా నాకీ ప్రమోషన్ యిప్పించింది. ఏదో యింతటి గడ్డు కాలమైనా, అట్టే యిబ్బంది లేకుండా,ఆ ఏడుకొండలవాడి కృపవల్ల, నా రోజులు వెళ్ళిపోతు న్నాయి.ఏం నేను ధన్యుణ్ణికానంటారా?"

ఎందుకు కావు రామరత్నం బాబూ! నీతిండి నువ్వు తింటున్నావు, నీపిల్లల్ని నువ్వే కంటున్నావు, స్వయంకృతమని సగర్వంగా చెప్పుకో దగిన పనులు రెండే నా నీ కున్నాయి. ఇంతకన్న ధన్యతా, పురుషకారమూ మరి వేరే ఏముందయ్యా ప్రపంచంలో!"అనేశాను మరి ఉండబట్టలేక. చుర చుర చూస్తూ అతను వెళ్ళిపోయాడు. అదే ఆఖరిసారి అతను కలుసుకోడం బ్రతుకు జీవుడా అని అప్పటికి సంతోషించాను గాని యీ చరాచర ప్రపంచంలో జరాసంధుల కేం లోటు!

ఎంతటి విందురావాతావరణంలో అయినా యిలాంటి వాళ్ళకి విరాశా విస్పృహా స్ఫురించక మానవు, కనపడే చుక్కల్ని మానేసి కనపడని మచ్చల్ని లెక్కపెట్టు కోడంలో వీళ్ళకి వీళ్ళే సాటి.

'మీవాడు మెట్రిక్ప్యాసయ్యాడటగా పోన్లెండి పాపం కష్టపడినందుకు ఫలితం దక్కింది!'

అని మనం అభినందించబోయామను కోండి, మనల్నే బతికుండగా దించేసే దాకా వదిలిపెట్టరు

'ప్చ! ఇది అయితే అంత చదువూ అయిపోయినట్టు టండీ? కష్టపడవలసిన కాలేజీ చదువు అంతా ముందే ఉంది గద' అని చప్పరించేస్తారు. తీరా అది కూడా అయిపోతే.

'ఎందుకు వెధవడిగ్రీ! ఈ రోజుల్లో దానికేమన్నా విలువ ఉందనా! నాలిక గీసుకోడానికై నా పనికిరాదే!' అని తీసి అవతం పారేస్తారు. ఉద్యోగంకూడా దొరికిందనుకోండి. పోనీ అక్కడికై నా సంతోషిస్తారా, అబ్బే, అది వాళ్ల ఎరు గని విషయం.

'దొరికిందిలెద్దురూ, మహా ముండ మోపి ఉద్యోగం, ఎన్నేళ్ళు తలకిందుగా తపస్సుచేస్తే వాడి బోడిజీవితంలో వాడి చదువుకి అయిన అప్పు తీర్చనూ! రూపాయిలు పారేసుకున్న మమ్మల్ని చూసి పైసలు దొరికేయని చంకలు గుద్దు కోమంటారా యేం?'

అని మనల్నే నిలదీస్తారు.

జీవితం నరకరేఖకాదు. ఓ చుక్కతో

ఆగిపోవడానికి పైకి అంతూ అంతర్యం తోచనివ్వకుండా పరిభ్రమించే వృత్తం లాంటిది, అదే ఎప్పటికప్పుడు కొత్తని వెతుక్కుంటూ, గొప్పని కనుక్కుంటూ పరవళ్ళు తొక్కే ప్రవాహం లాంటిది అది. చలనం దాని సందేశం. చైతన్యం దాని సారాంశం. ఉన్నదాంతో తృప్తిపడి ఏదో మొగపిల్లల చదువులూ, ఆడ పిల్లల్ని ఓ అయ్యచేతిలో పెట్టడాలూ, ఓ చిన్న కొంపవేసుకొని శేషజీవితం కృష్ణా రామా అంటూ వెళ్ళబుచ్చడం, దాని సంకేతం కానేకాదు. భౌతికశక్తులు నన్నగిల్లుతాయని ఉద్యోగానికి విరమణ అని విధించారు గాని ప్రతిక్షణం జీవించ గల ఆశాజీవికి రిటైర్ అవడం అంటూ ఉండదు. ఆ మనసుకి వయసు మళ్ళడం అనేది జరగదు.

ఏ వయసులో అయినా పచ్చదనం వెచ్చదనం నిలుపుకోగల జీవితాలకి ఎప్పుడూ దేనికీ ఏడుస్తూ ఎవర్నో ఎత్తి పెడుతూ నిమిష నిమిషం నిట్టూర్చే తీరుబడి ఉండదు మరి!

ఆ మధ్య బాస్‌గా మా ఆఫీసుకి, నా కంటె ఒకటి రెండేళ్ళు చిన్నవాడే అను కుంటాను, శేఖర్ అనేవాడు వచ్చాడు. ఆయన తర్వాత మా ఆఫీసుకి నేనేపెద్ద గనక అతనికి అవసరం అని తోచినపుడు నన్ను కబురంపించి కష్టం సుఖం నా ముందు వివరించేవాడు.

"అనుకున్నానుగాని నేనీ సమ్మర్‌కి బయల్దేరలేనండీ...అట్నే హైదరాబాదు వెళ్ళి రావడమంటే మాటలా! ఎంత ఖర్చు, ఎంతశ్రమ, అః...."

అన్నాడు ఆరోజు నాతో, రెప్పలెగ రేసి వేళ్ళతో బల్లమీద వాయిస్తూ బుర్ర ఆడించడం కంటె అసిస్టెంటు ఏంచెయ్య గలడు గనక!

"ఏమిటో ...బతికినన్నాళ్ళు బతకం గదా...కొత్త కొత్త ప్రదేశాలను చూసి రావాలని మనసు ఉరుకులూ పరుగులూ వేస్తుంది, ఇంతటి పూచీ, యిన్నిన్ని బాధ్యతలూ వదిలిపెట్టి యింకో చోటికి వెళ్ళాలంటే మాటలామరి! హెడ్ ఆఫ్‌ది ఇన్‌స్టిట్యూషన్‌కి తెలుస్తుంది. ఆ బరువు ఎంతటిదో పైనుంచి కబుర్లు చెప్పడం కాదు. ఒక్కరోజు ఈ కుర్చీలోకూర్చుని నిర్వహిస్తే అనుభవానికి వస్తుంది. యిదెంత ముళ్ళ సింహాసనమో."

పిన్నతగారి మొదలు వైస్ ప్రెసి డెంటు దాకా యీ కబుర్లు అందరూ చెప్పేవే. కాని మా మోహన్ మొర ప్రత్యేకమైనది.

"ఏమైతే అయిందని ఆఫీసు ఆధి పత్యం మీలాంటి వారిమీద పెట్టి బయల్దే రానే అనుకోండి. ఇంట్లో పెద్దరికం? అదెవరికి అప్పచెప్పను చెప్పండి? ఈ ఏడాదిలో నాకు వచ్చిన యిబ్బందులు ఒకటా, రెండా, అవి ఓ మనిషి భరించ గలిగేవేనా? ఇంకొకరు అయితే యీ పాటికి ఏ పిచ్చాసుపత్రిలోనో చేరరూ!"

అంటాడు.

ఏ మనిషి అయినా తనపట్ల అడ్వొకేటూ, యింకొకరి విషయంలో మాత్రం జడ్జీ అయినంతకాలం యిలాంటి అవకతవక అంచనాలు తప్పవు. ఇంతకీ మా హెడ్‌గారిని, కంఠంలో హాలాహలం దాచుకునేలా చేసిన కష్టాలు ఏమిటని!.

రైలు ఆలస్యంగా వస్తే స్టేషన్ మాస్టర్‌ని తిట్టినట్లు అందరికీ ఉత్తరాలిచ్చి తనకి యివ్వకపోతే పోస్టుమన్‌ని దుమ్మెత్తి పోసినట్టు, శేఖర్‌లాంటి వాళ్ల తప్పు పట్టేది ఎవర్నని?.

ఇంతకీ ఆ ఏడాదిలో సంభవించిన ఆయన హృదయ శల్యాలు ఏమిటట? ఆయన ఒక కుక్కని పెంచుతున్నారు. దాన్తో మొదలు ఆయనపేచీ. 'ఏమండీ ఎలా ఉంది మా టైగర్?' అని వచ్చిన వాళ్ళందర్నీ ఎంతో ఆసక్తితో అడుగుతారు ఆయన. అక్కడితో ఊరుకోడు.

'మా పెంపకంలో ఎలాంటిది ఎలా తయారైందంటారు?' అని అనుబంధ ప్రశ్న వేస్తాడు. నోటితో మనం చెప్పిందాంతో సంతృప్తి పడక చాలా దగ్గిరగా మన కళ్ళలో కళ్ళు పెట్టుకుని కూచుంటాడు, ఎలాంటి నాటకానికీ ఆస్కారం యివ్వకుండా. నూరు రూపాయిలు లంచం యిచ్చినా దాన్ని అలా చూస్తూ 'ఏడెనిమిది తరాల క్రింద దీని వంశంలో ఎక్కడో అక్కడ జాతి రక్తం కలసి ఉండక పోదు,' అని తీర్పు యివ్వడం కష్టం! సింహాసనం మీద చేరిన యజమానులను చూసీ చూడగానే సుమతీ శతకం లోని పద్యం గుర్తుకు వచ్చాక కూడా, వేరే వారి శునకాలని ఎత్తి పెట్ట వలసిన అవసరం దేనికి? ఇంతకీ బురదలో పొర్లిన పందిలాంటి ఆ ఊరు కుక్కని 'అయ్యో అందరూ తగినట్టు పొగిడారు కాదే!' అనే వారి కన్నీటిని అద్దడానికి తగిన బ్లాటింగ్ పేపర్ ఏదీ ఈ దిక్కుమాలిన లోకంలో!.

వాళ్ళపెద్దమ్మాయి సరోజినికి సీమంతం అని ఆ మధ్య పేరంటానికి పిలిచారు. డిస్ట్రిక్టు ఆఫీసరు కదా, వెళ్ళక తప్పలేదు. అసిస్టెంట్ల యిల్లాళ్ళకి. ఉత్తి చేతుల్తో వెళ్ళలేరు కదా! కనీసం పది రూపాయిల జాకెట్టు గుడ్డ పట్టిగెడుతే గాని బాగుండదు కదా!

'వద్దంటే యీ ఆడాళ్లు వినరు కదా! మొగాళ్ళ ప్రాణాలు విలువునా తీస్తారు ఏవేవో ఆడారి పనులు మన నెత్తిమీద రుద్ది. వీళ్ళ సరదా కాదుగాని మన దురద తీరిపోతుంది. వెయ్యి రూపాయిలకి చూస్తూండగా కాళ్ళొచ్చాయి. పేరుకి ఏదో తెచ్చామని ఎందుకూ పనికిరాని తలో గుడ్డపీలికా తెచ్చి పడేశారు. మళ్ళీ నాచేత ఉపకారం పొందని వాళ్ళు ఊళ్ళో లేరు. సమయం వస్తే, యిదిగో యిలా తేలిపోతారు. కృతజ్ఞత ఎరుగని యీ లోకంలో ఎలాగండీ బతకడం?"

ఇంతకీ వేలకి వేలు తగలేసి యింత



భారీ ఎత్తున చేసిన పేరంటం ఎంత వైభవంగా ఉందిట?

"పోన్లెండి, దగ్గరవాళ్లు గుర్తించక పోతే మా కొచ్చిన లోటేమిటి లెండి! ఈ కరువు రోజుల్లో సహా ఏకంగా మామిడిపళ్లే పంచిపెట్టేరని యిలాంటిది యిదివరకు వినలేదని, ఏ రైల్లోనూ, ఏ బస్సులోనూ ఎక్కడవిన్నా యిదే మాట!"

అన్న మా శేఖర్‌గారి మాట మా యింట్లో చెప్తే

"ఆ మాట నిజమే. ఇలాంటిది యిదివరకు కనలేదు, వినలేదు." అని మా ఆవిడ పేరంటంలో యిచ్చిన మామిడిపళ్లు నా చేతిలో పెట్టింది. ఇలా ఓ పండు చేతిలోకి తీసుకున్నాను.

నిజమే. దేశానికే రత్నగర్భఅయిన పశ్చిమ గోదావరిజిల్లాలో ఆ ప్రమాణం గల మామిడిపళ్లు సంపాదించిన వారికి పదివేళ్ళూ జోడించక మార్గాంతరం లేదు. అయ్యా, ఆ మామిడిపండు ఉంది, సరిగ్గా మన పాల సపోటా సైజు! మరి మనసులో ఎవరిమీద ఏ కసి రగిలిందో దాన్ని గట్టిగా నొక్కేను. పెద్ద జీడిపిక్కంత టెంక శరవేగంతో బయటికి చక్కా వచ్చింది!

మా శేఖర్‌గారు ఎంతటి సరసుడు! ఎలాంటి రసజ్ఞుడు!! ఈ గుడ్డి లోకం యిలాంటి వాళ్ళనా అపార్థం చేసుకోడం! పాపం సున్నితమైన అతని మనసు గిల

గిల కొట్టుకుందంటే అతన్దా తప్పు?

రెండేళ్ళ బట్టి చెబుతున్నాడు లీవు గ్రాంటు అయిందనీ, తను అలా ఫేమిలీతో సహా ఏదో ఒక దూర తీరం వెళ్ళి తీరతానని, సర్దేసిన సామాన్లు రిక్షాలో పెట్టేసి యిక చెప్పులేసుకోడం తరవాయిగా ఉన్నట్టు అన్నీ అప్పచెప్పేసినంత హడావిడి చేసి పారేస్తాడు. ఇంతకీ ఆయన వేటపాలెం వేటకి వెళ్ళినా, ఆముదాల వలస వలస వెళ్ళినా కాలచక్రం ఆగిపోదు ఆ విషయం మీద తక్కిన వాళ్ళకి యింట్రెస్టు అత్యల్పం. కాని ఆయన క్రింది ఉద్యోగినే నా కెలా పారిపోవడానికి వీలౌతుంది?

“మీరు లేకపోతే యిక ఎలాసార్?” అనక తప్పదు నాకు.

“చూడండిసార్, ఎందుకు ప్రయాణం ప్రయాణం అని అవసరపడతారు? తమకు కాలు కదపడం కలలో విషయం ఎందుచేతనంటారా, చూసి చూసి పైసా ఖర్చుచేయడం తమ ప్రాణం ఒప్పదు. ఇక అడుగుతీసి అడుగువెయ్యడం తమ శరీరం భరించదు కదలవలసి వస్తుందేమో అని కంగారు పడతారండి. తమ దినం యిలాగే యిక్కడే తీరిపోవడం మాత్రం తథ్యం.

అని పైకి అనడానికి నా పరిస్థితులు అంగీకరించవు మరి.

చీకటిలో చేతులు కలిపిన యిలాంటి వాళ్ళకే మరి కష్టాలు. తక్కిన వాళ్ళెవరూ లోకంలో బతకడంలేదు? అట్టే కష్టపడకుండా ఏ అదృష్టమో కలిసివచ్చి పైకి వచ్చిన ప్రబుద్ధులకి జీవితం మీదా సాటి మనుషుల శ్రమ మీదా యింతకంటె పెద్ద అభిప్రాయం లేకపోడంలో ఆశ్చర్యంలేదు? కాని బాగా చదువుకున్నవాళ్ళూ, మెట్టు మెట్టూ ఎక్కి మేడ చేరుకున్నవాళ్ళూ కూడా సినిసిజమ్ వెదజల్లడం అప్పుడప్పుడు ఆశ్చర్యం కలిగిస్తుంది.

“నువ్వు వెయ్యి చెప్పు లక్షచెప్పు - విశాఖపట్నం లాంటి ఊళ్ళో బతకడం సామాన్యులకి తప్ప అదెంత దుర్భరమో అర్థంకాదు!” అంటాడు మా మిత్రుడు అతనితో సగం జీతమూ, అంతకు రెట్టింపు బాధ్యతలూ ఉన్న చాలామంది అక్కడున్న అనేక లొసుగులతోపాటు అక్కడక్కడున్న సొగసులు గుర్తించడం నేనెరుగుదును, దానికే మంటారు మరి?

మా తాతకి తొంభై మూడు వెళ్ళాయి, యీ వినాయకచవితికి అన్ని శక్తులూ అరిగి పోయాయేమో తెగ వాడిన ఆ మానవ యంత్రంలో అనిపిస్తుంది. తెల్లారి ఆరు అవనివ్వరు, ‘ఇంగ్లీషు న్యూసు పెట్టండర్రా’ అని చంపేస్తారు. ఆనాడు లోకంలో ఏంజరిగిందో, ఏం జరగనుందో, ఆయన తెలుసుకు తీరాలి. మా యింట్లో అందరం నిద్రపోయే వేళ, మేలుకుని ఉండేది ఆయన ఒక్కరే. ఏం జరిగిందో తెలుసుకోవాలనే తహ తహ ఆయనలో తగ్గలేదు. కారుణ్యం హృదయానికి సంబంధించిన విషయమైతే సాటిమనిషిపట్ల కారుణ్యం గలవారికి వృద్ధాప్యం అంటూ లేదు. ఆ లెఖ్ఖని మా యింటి మొత్తం మీద మా తాతదే ఎప్పుడూ నిండు యౌవనం!